ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 140 శుక్రవారం 23-05-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## బీజేపీపై రెండే నిమిషాలా?

**రజతోత్సవ సభలో ఆ పార్టీని ఇంకా టార్గెట్ చేసి ఉండాల్సింది డాడీ : లేఖలో కవిత**

**బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు కవిత 7 పేజీల లేఖాస్త్రం**



**హైదరాబాద్, మే 22:** కిందటి నెలలో వరంగల్‌లో నిర్వహించిన పార్టీ రజతోత్సవ సభలో బీజేపీని లక్ష్యంగా చేసుకుని ఇంకా గట్టిగా మాట్లాడాల్సి ఉందంటూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత స్వదస్తూరీతో లేఖ రాశారు. కేసీఆర్ అలా చేయకపోవడం వల్ల.. బీఆర్ఎస్ భవిష్యత్తులో బీజేపీతో పొత్తు పెట్టుకుంటుందనే ఊహాగానాలు మొదలయ్యాయని అందులో పేర్కొన్నారు. బీజేపీపై కేసీఆర్ ఇంకా బలంగా మాట్లాడాలని తనకు కూడా ఉందని తెలిపారు. మే 2వ తేదీన ఆమె రాసిన ఏడు పేజీల లేఖ.. గురువారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. "డాడీ.. సభ విజయవంతం అయినందుకు ముందుగా మీకు శుభాకాంక్షలు. ఈ సందర్భంగా నా దృష్టికి వచ్చిన కొన్ని సానుకూల, ప్రతికూల స్పందనలను మీతో పంచుకోవాలనుకుంటున్నాను." అంటూ తొలి మూడు పేజీల్లో సానుకూల అంశాలను ప్రస్తావించిన ఆమె.. తర్వాతి నాలుగు పేజీల్లో ప్రతికూల అంశాల గురించి సవివరంగా వెల్లడించారు. కాంగ్రెస‌పై కిందిస్థాయిలో నమ్మకం పోయిందని ఆ లేఖలో పేర్కొన్న ఆమె.. ఆ పార్టీకి ప్రత్యామ్నాయం బీజేపీ అవుతుందేమో అనే భావనను పార్టీ కార్యకర్తలే వ్యక్తం చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు.

# పాక్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాం

## ఇక ప్రతి ఉగ్రదాడికీ మూల్యం చెల్లించక తప్పదు

**నా ఒంట్లో ప్రవహించేది రక్తం కాదు.. సిందూరం**

**రహీంఖాన్ ఎయిర్‌బేస్ ఇంకా ఐసీయూలోనే..**

**రాజస్థాన్ బికనేర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఎద్దేవా**



**బికనేర్, మే 22:** 'మన సాయుధ బలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం. త్రివిధ దళాలు ఎలాంటి చక్రవ్యూహం పన్నాయంటే.. వాటి దెబ్బకు పాకిస్థాన్ మోకరిల్లింది' అని ప్రధాని మోదీ అన్నారు. ఇక ప్రతి ఉగ్రవాద దాడికి ఆ దేశం భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. తన వంట్లో ప్రవహించేది రక్తం కాదని.. వేడి సిందూరమని స్పష్టం చేశారు. మహిళల సిందూరం గన్‌పౌడర్‌గా మారితే ఏమవుతుందో శత్రువులు కళ్లారా చూశారని అన్నారు. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ప్రధాని మొదటిసారి రాజస్థాన్ వచ్చారు. బికనేర్‌లో బహిరంగ సభలో ప్రసంగించారు. పహల్గాంలో ఉగ్రవాదులు కురిపించిన బుల్లెట్ల వర్షానికి 140 కోట్ల మంది భారతీయుల గుండె గాయపడిందన్నారు. అయితే, మన మహిళల నుదుట బొట్టు చెరిపేసినవారిని మన సైనికులు మట్టిలో కలిపేశారని చెప్పారు. 22 నిమిషాల్లో ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేశారన్నారు. 'సాధారణంగా నేను ప్రశాంతంగా ఉంటాను. దేశం విషయానికొస్తే మాత్రం తీవ్ర భావావేశంతో, సంకల్పంతో నా రక్తం వేడెక్కుతుంది. మోదీ నరాల్లో రక్తం కాదు.. వేడివేడి సిందూరం ప్రవహిస్తోంది" అని మోదీ అన్నారు. "పాక్ ఏనాడూ మనపై ప్రత్యక్ష యుద్ధంలో గెలవలేదు. అందుకే ఉగ్రవాదాన్ని ఆయుధంగా వాడుతోంది. ఇకపై భారత్‌పై ఉగ్రదాడికి దిగితే ఆ దేశం ప్రతి పైసాకూ అడుక్కోవలసి వస్తుంది. భారతీయుల నెత్తుటితో ఆటలాడితే మూల్యం చెల్లించక తప్పదు. ఇది మా దృఢ సంకల్పం. ప్రపంచంలోని ఏ శక్తీ ఈ విషయంలో మనల్ని కదిలించజాలదు. ఆపరేషన్ సిందూర్.. యావత్ భారత ఉగ్రరూపం. ఇదే భారత నూతన రూపం" అని తేల్చిచెప్పారు. 2019లో బాలాకోట్ దాడుల తర్వాత రాజస్థాన్‌లోనే చురులో తొలి సభ నిర్వహించానని ప్రధాని గుర్తుచేశారు. 'దేశాన్ని తలవంచనివ్వనని ఈ మట్టిపై శపథం చేశా.. ఇప్పుడు మళ్లీ రాజస్థాన్‌లోని బికనేర్ వీరభూమి నుంచి చెబుతున్నాను..' భారతీయుల నెత్తురు కళ్లచూసిన వాళ్లు ప్రతి రక్తపు బొట్టుకూ మూల్యం చెల్లించారు. భారత్ నోరుమూసుకుని కూర్చుంటుందని అనుకున్నవాళ్లు ఇప్పుడు తమ ఇళ్లలో దాక్కున్నారు. తమ ఆయుధాలు చూసి గర్వించినవాళ్లు.. వారి శిథిలాల కిందే సమాధి అయ్యారు. అయితే పహల్గాంలో ఉగ్రదాడికి ఇది ప్రతీకారం కాదు.. కొత్త తరహా న్యాయం. పాక్‌తో ఇక వాణిజ్యం గానీ, చర్చలు గానీ ఉండవు. పాక్ ఆక్రమిత కశ్మీరుపైనే చర్చిస్తాం. అణు బెదిరింపులకు భయపడేది లేదు' అని స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌కు రూ.13,954 కోట్లు

**త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం**


**సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి**



**హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, మే 22:** హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడానికి ఎన్ని నిధులైనా వెచ్చించడానికి సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని, ఇప్పటికే పాలనాపరమైన అనుమతులు ఇచ్చిన రూ.13,954 కోట్ల పనులను త్వరలో పట్టాలెక్కిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. నగరంలో మూడు ప్రాంతాల్లో మెట్రో విస్తరణకు రూ.19,579 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. గురువారం ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి సచివాలయంలో పాత బస్తీ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. రూ.7,400 కోట్లతో 20 టీఎంసీల గోదావరి జలాలను హైదరాబాద్‌కు తీసుకురానున్నామని తెలిపారు. యాకత్‌పురాలో 50 పడకల ఆస్పత్రి భవన నిర్మాణానికి కావలసిన స్థలానికి తక్షణమే ఎన్‌వోసీ ఇవ్వాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌ను ఆదేశించారు. కాగా, నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకానికి బ్యాంకర్లు సహకరించాలని భట్టి విజ్ఞప్తి చేశారు. గురువారం రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 2న రాష్ట్రావతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఈ పథకం మంజూరు పత్రాలు అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.6,250 కోట్లు సబ్సిడీ రూపేణా ఇవ్వనుందని తెలిపారు.

# ట్రంప్ జోక్యం లేదు

**కాల్పుల విరమణకు పాకిస్థానే దిగొచ్చింది: జైశంకర్**



**న్యూఢిల్లీ, మే 22:** భారత్, పాక్ మధ్య శాంతి స్థాపనకు మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించుకోవడాన్ని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తీవ్రంగా ఖండించారు. ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం వెనుక వాస్తవంగా ఏం జరిగిందో ఆయన నెదర్లాండ్స్‌కు చెందిన ఎన్‌వోఎస్ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు. 'రెండు దేశాలు పరస్పరం మాట్లాడుకోవడానికి మాకు హాట్‌లైన్ వ్యవస్థ ఉంది. కాల్పుల విరమణకు సిద్ధంగా ఉన్నామని మే 10న మాకు పాక్ ఆర్మీ నుంచి సందేశం వచ్చింది. దానికి అనుగుణంగా మేం స్పందించాం' అని జైశంకర్ తెలిపారు. ఉద్రిక్తతల సమయంలో అమెరికాతో సహా అనేక దేశాలు తమతో సంప్రదింపులు జరిపాయని అయితే ద్వైపాక్షిక చర్చలతోనే సమస్య పరిష్కారమైందని ఆయన స్పష్టం చేశారు. 'అమెరికా.. అమెరికాలోనే ఉంది. ఆ దేశ ఉపాధ్యక్షుడు వాన్స్ మన ప్రధాని మోదీకి ఫోన్ చేశారు. విదేశాంగ మంత్రి రూబియో నాతో ఫోన్‌లో మాట్లాడారు. ఇతర దేశాల తరహాలోనే వారు పాక్‌తో కూడా సంప్రదింపులు జరిపారు. అదేవిధంగా కొన్ని గల్ఫ్ దేశాలు కూడా భారత్‌ను సంప్రదించాయి. రెండు దేశాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్నప్పుడు ప్రపంచ దేశాలు వారికి కాల్ చేయడం సాధారణమే. అయితే కాల్పుల విరమణ, సైనిక చర్యలు ఆపేయడం అనేది భారత్, పాక్ మధ్య నేరుగా జరిగిన ఒప్పందం. ఫైరింగ్ ఆగాలని పాకిస్థానీలు కోరుకుంటే దాని గురించి వారే మాకు చెప్పాలి. వారి డీజీఎంవో మా డీజీఎంవోకు ఫోన్ చేసి ఈ విషయాన్ని చెప్పాల్సి ఉంటుందని అమెరికాతో పాటు మాతో మాట్లాడిన ప్రతి ఒక్కరికీ స్పష్టంగా చెప్పాం. చివరకు అదే జరిగింది' అని జైశంకర్ వెల్లడించారు. ఇదిలా ఉండగా, ప్రతి అంశంలో పాక్‌కు వత్తాసు పలుకుతూ వస్తున్న తుర్కియే.. మొదట సీమాంతర ఉగ్రవాదాన్ని వీడాలని పాకిస్థాన్‌కు చెప్పాలని భారత్ స్పష్టం చేసింది.





## దాన్యం కొనుగోలును వేగం వంత చెయ్యాలి అనే కలక్టర్ ఆదేశాలతో ధాన్యం కొనుగోలు.. రవాణా దృశ్యాలు

**తొలి సమయం మహబూబాబాద్ మే 22:** జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ గ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి అధికారులను, ధాన్యం కొనుగోలు ,, రవాణా తదితర అంశాలపై ప్రత్యేక అధికారులుగా నియమించి క్షేత్రస్థాయిలో పర్యటనలు తనిఖీలు నిర్వహిస్తూ సంబంధిత తహసీల్దారులు, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ధాన్యం రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనిచేస్తున్న దృశ్యాలు





## భూ భారతి దరఖాస్తులకు స్పెషల్ సెల్

**రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు రెవెన్యూ అధికారుల నియామకం**

**ప్రతి మండలానికి 6-8 మంది సర్వేయర్లు..**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**



**ఖమ్మం/హైదరాబాద్, మే 22 :** రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన భూ భారతి-2025 చట్టం కింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి ఎక్కడా అవినీతికి అవకాశం లేకుండా పర్యవేక్షణకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టిందని, ఇందుకోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం ఖమ్మం కలెక్టరేట్‌లో భూ భారతి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. భూభారతి చట్టం వచ్చిన తర్వాత 33 జిల్లాల్లో 29 జిల్లాల్లో ప్రత్యక్షంగా వెళ్లి సదస్సులు నిర్వహించామని, పైలెట్ ప్రాజెక్టు కింద పెట్టిన నాలుగు మండలాల్లో ఒకటైన నేలకొండపల్లిలో 3,200దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 50శాతం సాదాబైనామాలు గురించి ఉన్నాయన్నారు. జూన్ 3 నుంచి 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి తహసీల్దార్‌తోపాటు రెవెన్యూ యంత్రాన్ని సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ పథకం కింద ప్రభుత్వం 4.50 లక్షల లక్షల ఇళ్లను నిర్మించనుందని, ఇందులో 1.90 లక్షల మంది లబ్ధిదారులను ఇప్పటికే ఎంపిక చేశామని, మరో 2.50 లక్షల మంది ఎంపిక కూడా త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. జూన్ 2న వెయ్యి కుటుంబాలు ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశం చేయనున్నాయని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు ప్రతి రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల ఇళ్ల సమస్యల పరిష్కారం, అక్రిడేషన్ల మంజూరుపై ప్రెస్‌అకాడమీ చైర్మన్‌తోపాటు యూనియన్ ప్రతినిధులతో చర్చలు చేపట్టామని, త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. భూ విస్తీర్ణం, భూ లావాదేవీల ఆధారంగా ప్రతి మండలానికి 6 నుంచి 8 మంది సర్వేయర్లను నియమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పొంగులేటి తెలిపారు. తొలి విడతలో 5 వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకుంటున్నామని చెప్పారు. సచివాలయంలో సమీక్ష సందర్భంగా మాట్లాడుతూ లైసెన్స్‌డ్ సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈ నెల 26నుంచి శిక్షణ ఇస్తామని చెప్పారు. నిజాం కాలం నుంచి సర్వే జరగని, ఇప్పటి వరకు సర్వే రికార్డులు లేని 413నక్ష గ్రామాల్లో రీ సర్వే నెల రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు.

# “మావోయిస్టులను హత్య చేయడం దుర్మార్గం”

## ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి



**తొలి సమయం, మహబూబాబాద్ మే22:** గత కొన్ని నెలలుగా మధ్య భారత అడవుల్లో భారత ప్రభుత్వం “ఆపరేషన్ కగార్” పేరుతో హత్యాకాండను కొనసాగిస్తుందని,ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ లో ప్రభుత్వ బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో పాటు 25కి పైగా మృతి చెందారని, శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని పదే పదే కోరినా స్పందించకుండా చత్తీస్ గడ్ ఆదివాసీ ప్రాంతంలో మోడీ ప్రభుత్వం నరమేదాన్ని సాగిస్తున్నదని వామపక్ష పార్టీల నేతలు అన్నారు. నంబాళ్ళ కేశవరావుతో సహా 30మంది హత్యను నిరసిస్తూ మహబూ బాబాద్ అంబేద్కర్ సెంటర్ లో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, సీపీఎం, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ధర్నా నుద్దేసించి సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు,సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ప్రసంగిస్తూ ఆపరేషన్ కగార్ని ఆపివేయాలనీ, మేధావులు, ప్రజాస్వామిక వాదులు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, ఈ హత్యలపై సుప్రీం కోరసిట్టింగ్ జడ్జిలచే న్యాయ విచారణ జరిపిం చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు సమ్మెట రాజమౌళి, హేమా నాయక్,దుడ్డెల రామ్మూర్తి, ఉపేందర్,మాస్ లైన్ జిల్లా నాయకులు బిల్లకంటి సూర్యనారాయణ, ముంజంపల్లి వీరన్న, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర, జిల్లా నాయకులు బందారి ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ, నందగిరి వెంకటేశ్వర్లు, ఊకె పద్మ,జడ సత్యనారాయణ, హలావత్ లింగ్యా, గుజ్జు దేవేందర్, శివారపు శ్రీధర్,గుగులోత్ సక్రు,బట్టు చైతన్య,గజ్జి లింగన్న తిరుపతమ్మ, యాకన్న, నేతకాని రాకేశ్,మాదంశెట్టి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరాభివృద్ధి చెందిన వరంగల్ రైల్వేస్టేషన్

**తొలి సమయం వరంగల్ మే 22** వరంగల్ జిల్లా అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరాభివృద్ధి చెందిన వరంగల్ రైల్వేస్టేషన్ ను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించనున్న నేపథ్యంలో వరంగల్ రైల్వేస్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గోన్న కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు శ్రీ భూపతిరాజు శ్రీనివాస శర్మ, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జీ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, పార్లమెంటు సభ్యులు డీకే అరుణ, ఈటల రాజేందర్, కడియం కావ్య, వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు రేవూరి ప్రకాశ రెడ్డి , కే.ఆర్.నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే, రైల్వే ఉన్నత అధికారులు తదితరులు పాల్గోన్నారు.



## రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీ, ఎమ్మెల్యేలు,కలెక్టర్



**తొలి సమయం వరంగల్ మే 22** హనుమకొండ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ పర్యటనలో భాగంగా వరంగల్ ఎన్ఐటి వద్దకు చేరుకోగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ,పరకాల,వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ, మేయర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఎన్ఐటి అతిథి గృహం వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ఎంపీ కడియం కావ్య, మేయర్ సుధారాణి, ఎమ్మెల్సీ సారయ్య, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సమావేశమయ్యారు.

## డబ్ల్యూ జెఐ బలోపేతానికి సూచనలు ఇచ్చిన సభ్యులందరికి ధన్యవాదములు

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికంటి శ్రీనివాస్

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ మే 22:** సంస్థనుమరింత ముందుకు తీసుకువెళ్లే క్రమంలో గురువారం (21.05.2025) జరిగిన ఫోన్ మీటింగ్లో పాల్గొని ఎన్నో విలువైన సూచనలు అందించిన అందరికీ డబ్ల్యూ జె ఐ ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే స్పూర్తితో కలసి సాగాలని అన్నారు యూనియన్ విస్తరణకు పాటుపడాలని, ఆకాంక్షిస్తూ సమావేశ చర్చనీయాంశాలను మీ ముందు పెడుతున్నానుఅన్నారు శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగం ద్వారా ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకుమరింత చేరువ కాగలిగాం. అన్నారు రాష్ట్రంలో డబ్ల్యూజేఐ ప్రస్థానాన్ని చాటగలిగామని సంబురం వ్యక్తం చేశారు ఈ పంచాంగాన్ని వెలువరించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అన్నారుసంస్థకు ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని మరింత నిర్మాణాత్మకంగా ముందుకు సాగేందుకు అవసరమైన కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి అన్నారు రాష్ట్ర, జిల్లా కమిటీల్లో ఉన్న అందరికీ ఆయా కమిటీల్లో భాగస్వామ్యం కల్పించి పనివిభజన చేసుకోవాలి అని పిలుపు నిచ్చారు ఏర్పాటు చేయాల్సిన కమిటీలుసభ్యత్వ నమోదు పర్యవేక్షణసంస్థ గుర్తింపు, రిజిస్ట్రేషన అక్రిడిటేషన్ కమిటీలో చోటుతదితర అధికారిక కార్యక్రమాల నిర్వహణ సెమినార్లు కాన్ఫరెన్సుల నిర్వహణఆర్థిక వనరుల సమీకరణ జాతీయ పదాధికారులతో సమన్వయం,సంస్థ నిర్మాణం సమష్టి బాధ్యత. బాధ్యులందరూ సమన్వయంతో ముందుకు సాగాలిఅన్నారు ఇప్పటివరకు అడుగు పెట్టని జిల్లాలపై దృష్టి సారించాలి అన్నారు సభ్యత్వ నమోదు జరిగిన జిల్లాల్లో కమిటీలను ఏర్పాటు చేయాలి అన్నారుఆయా జిల్లాల్లో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన సందర్భాల్లో పర్యటించాలి అన్నారు అక్కడి పాత్రికేయులను మనవైపు తిప్పుకొనేందుకు ప్రయత్నించాలి అన్నారుప్రతి నెలా ప్రత్యక్షంగా రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించాలి. అలాగే ప్రతి పది రోజులకోసారి ఫోన్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయాలి అన్నారు వీటికి బాధ్యులు తప్పనిసరిగా హాజరుకావాలి అన్నారు తదుపరి ప్రత్యక్ష సమావేశం జూన్ మొదటివారంలో నిర్వహించాలి అన్నారు ఉత్తమ పాత్రికేయులకు పురస్కారాలు ప్రదానం చేసే కార్యక్రమాన్ని జూన్ లో నిర్వహించాలి. రెండో వారంలో గవర్నర్ గారు ఇచ్చిన తేదీన హైదరాబాద్లో ఏర్పాటు చేయాలి అన్నారు విద్యా వ్యవస్థపై మేధావులు, విద్యావేత్తలతో సెమినార్తో కలిపి పురస్కార ప్రదానోత్సవాన్ని నిర్వహించే విషయమై ఆలోచించాలి అన్నారు హైదరాబాద్లో తిరంగా యాత్ర నిర్వహణపై సిటీ కమిటీ యోచన చేయాలి అన్నారుఈ అన్ని అంశాలపై రానున్న సమావేశాల్లో పూర్తి స్థాయి నిర్ణయాలు తీసుకుందాం అన్నారు సహకరించాలని వినతి చేశారు

## షిఫా క్లినిక్ డాక్టర్ సయ్యద్ మజురులా హుస్సేనీ ఇకలేరు

**తొలి సమయం వరంగల్ మే 22** వరంగల్ ఏబీనగర్లో దశాబ్దాలుగా యునాని వైద్యంతో ప్రజలకు నిస్వార్థంగా సేవలందించిన డాక్టర్ సయ్యద్ మజురులా హుస్సేనీ గారు మంగళవారం రాత్రి 9 గంటలకు తన తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో వైద్యరంగం లో చేదు అనుభూతి, సామాజికంగా కూడా ఒక గొప్ప సేవాభావం కలిగిన వ్యక్తిని కోల్పోయింది.ఈ రోజు జోహార్ నమాజ్ అనంతరం ఆయన అంత్యక్రియలునిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా వందలాది మంది ప్రజలు హాజరై ఆయనకు తుదిశ్రద్ధ అర్పించారు. ఇది ఆయనపై ప్రజల్లో ఉన్న ప్రేమ, గౌరవానికి నిదర్శనం డాక్టర్ హుస్సేనీ గారు ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, అనేక మంది పేదలకు ఉచితంగా ఔషధాలు అందించారు. ప్రజల ఆరోగ్యాన్ని తన ధ్యేయంగా తీసుకుని, ఆత్మీయతతో అందరికీ సేవలు చేశారు అలాంటి మహానుభావుడు ఇక మన మధ్య లేరన్న వార్త ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది. ఆయన చేసిన సేవలు నిరంతరం మన జ్ఞాపకాలలో నిలిచిపోతాయి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు మనఃపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాం.



## హనుమాన్ జయంతి ఉత్సవాలు



**తొలి సమయం తొర్రూరు మే 22** తొర్రూరు మండలం వెలికట్ట గ్రామంలో భక్త ఆంజనేయ స్వామికి మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఓలేటి లక్ష్మణాచార్యులు గ్రామ పెద్దలు దామోదర్ రావు కుమార్ కిరణ్ రాజు ఆధ్వర్యంలో స్వామివారికి చందనోత్సవం సహస్రనామ పారాయణం నూతన వస్త్రధారణ సోడా శోభచార పూజలు చాలా విశేషంగా జరిగాయి ఈ కార్యక్రమానికి కోలాట బృందాలు నృత్యాలు చేస్తూ భజన గ్రామంలో శోభాయ మానం సంతరించుకుంది

## ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ 18004253424 కు కాల్ చేయండి వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ మే 22** జిల్లాలో ధాన్యం కోనుగొలు చేసే సమయంలో ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి కాల్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు.ధాన్యం కొనుగొలు ప్రక్రియ,ధాన్యం సేకరణ,రవాణా,మద్దతు ధర, సమాచారం కోసం, ఇతర ఫిర్యాదులు,ఇబ్బందుల పరిష్కారానికి రైతులు తమ సమస్యలను టోల్ ఫ్రీ నెం.18004253424 నెంబర్ కు ఫోన్ చేయవచ్చని తెలిపారు.దాన్యం కొనుగోలు ప్రక్రియ,రవాణా వంటి అంశాల్లో సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు.రైతులు ఈ కాల్ సెంటర్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ మహాసభకు హాజరుకావాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు వినయ్ భాస్కర్ ను ఆహ్వానం



తొలి సమయం వరంగల్ మే 22 అగ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ మహాసభకు హాజరుకావాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, మెరికాలో మే నెల 30, 31వ తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ మహాసభకు హాజరుకా వాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ని ఆ సంఘం సభ్యులు వంశీ ఆహ్వానించారు. హైదరాబాద్లోని ఎమ్మెల్యే క్వార్టర్స్లో గురువారం రోజున ఆయనను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. శాలువాతో సత్కరించారు. మున్నూరు కాపు సంఘం బలోపేతం కోసం ప్రపంచం నలుమూలల ఉన్న మున్నూరు కాపులను అమెరికా వేదికగా ఏకం చేయున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.

## కాజీపేటను మల్టీ మోడల్ రైల్వే స్టేషన్గా అభివృద్ధి చేయాలి

### ఫాతీమ , కాజీపేట బస్టాండ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### కాకతీయ చారిత్రాత్మక కళ ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ ఏర్పాటు



**తొలి సమయం వరంగల్ మే 22** వరంగల్ రైల్వే స్టేషన్ పునః ప్రారంభోత్సవ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్యఉత్తర, దక్షిణ భారతానికి ముఖద్వారంగా, రాష్ట్రంలో రెండో అతి పెద్ద రైల్వే జంక్షన్ అయిన కాజీపేట జంక్షన్ ను రైల్వే డివిజన్ గా ఏర్పాటు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం వరంగల్ రైల్వే స్టేషన్ పునః ప్రారంభోత్సవ కార్యమానికి కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు,ఎంపీలతో కలసి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య హాజరైన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ ఈ రోజు వరంగల్ ప్రజలకు ఒక శుభదినం అన్నారు.కాకతీయ చారిత్రాత్మక కళ ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు.ఇది నిత్యం ఇక్కడ రాకపోకలు సాగించే వేలాది మంది ప్రయాణికులకు మౌలిక వసతుల కల్పనతో పాటు, ఆహ్లాదాన్ని పంచుతుందన్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ లో ప్రధానంగా ఎస్కలేటర్లు, విశాలమైన పాద చారుల వంతెన, కళాత్మక శిల్పాలు, విశాలమైన ప్రాంగణం ఇతర వసతులు కల్పించడం జరిగిందన్నారు. అమృత్ భారత్ రైల్వే స్టేషన్ అభివృద్ధిలో భాగంగా కాజీపేట రైల్వే స్టేషన్ లో ప్రస్తుతం 40 శాతం మాత్రమే పనులు పూర్తయ్యాయి అన్నారు. త్వరితగతిన పనులు పూర్తచేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావలన్నారు. కాజీపేట ను మల్టీ మోడల్ రైల్వే స్టేషన్ గా అభివృద్ధి చేయాలని కోరారు. ఫాతీమ %=హదీ%, కాజీపేట బస్టాండ్ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, రైల్వే అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలను విజయవంతం చేద్దాము

## వరంగల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో హైదరాబాద్ కి తరలివేలుదాము



**తొలి సమయం వరంగల్ మే 22**
తెలంగాణ జర్నలిస్టుల దిక్సూచి అల్లం నారాయణ సర్ అడుగులో అడుగేసి ముందుకు కదులుదాము తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదానికి పురుడుపోసిన ఓరుగల్లు జర్నలిస్టుల ఐక్యతను చాటుదాంతెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (H-143) వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోరుకొప్పుల నరేందర్, వాంకిడి శ్రీనివాస్ ఎలెక్ట్రానిక్ అధ్యక్షులు మిట్ట నవనీత్ కార్యదర్శి నిలం శివ పిలుపు తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి మే 31వ తేదీతో 25 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న సంబరాలను విజయవంతం చేద్దామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (%ఎ%-143) వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోరుకోప్పులనరేందర్,వాంకిడిశ్రీనివాస్లుపునిచ్చార ు.తెలంగాణరాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31న టీజేఎఫ్ రజతోత్స వాలను నిర్వహిస్తుందని తెలిపారు. 2001 మే 31న ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్రం సాధించేంత వరకు, 2014 దాకా ఎన్నో సందర్భాల్లో క్రియాశీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు వరంగల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో తరలివేలుదామని పిలుపునిచ్చారు .తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదం పుట్టిన ఓరుగల్లు చైతన్యాన్ని మరోసారి చూపించాల్సిన చారిత్రక అవసరం ఉందని అన్నారు. టీజేఎఫ్ రజతోత్సవ సంబరాల గోడపత్రికలను వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్, జాతీయ కార్యవర్గ సభ్యుడు మచ్చిక అరుణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు,జిల్లా కోశాధికారి రాపెల్లి ఉపేందర్,తౌటి కామేశ్వర్, తాటిపల్లి నరేష్,డానియల్, అల్లం రాజేష్ వర్మ,ఉమేందర్, బండిరవిఎండీ అమీర్, మహమ్మద్ మున్వర్,మీర్జా ఫతా ఉల్లాహ్ బెగ్, భూసారపు వెంకటేశ్వర్లు, గిరగాని శ్రీనివాస్, సుధాకర్,వనం భాస్కర్ అ ర్షం సదానందం, రాజు, ప్రభాకర్, కృష్ణ. చందు. రాజేష్తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ జిల్లాలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో

## బాలురు బాలికలకు ఇంగ్లీష్ మీడియంలో ఉచితం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి



**తొలి సమయం వరంగల్ మే 22**
2025-26 విద్యా సంవత్సరానికి విద్యార్థుల కోసం 5వ 6వ 7వ 8వ తరగతులు ఇంటర్ 2'సంవత్సరాలు, BIPC, Mpc, CEC, MEC, MLT తరగతులకు అడ్మిషన్లు కొనసాగుతున్నాయి. విద్యార్థులు దరఖాస్తు ఫారంతో పాటు రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు మరియు వారి గుర్తింపు కార్డు కాపీని జతచేయాలి.దరఖాస్తులను పాఠశాల లేదా కళాశాల ప్రిన్సిపాల్ను నేరుగా కలవడం ద్వారా సమర్పించవచ్చు. రెసిడెన్షియల్ కళాశాలలు మరియు పాఠశాలల్లో, పురుష మరియు మహిళా విద్యార్థులకు ఎటువంటి రుసుము లేకుండా ఉచిత ఆంగ్ల విద్యను అందిస్తారు. ఆంగ్ల విద్యతో పాటు ఉర్దూ, తెలుగు, హిందీ భాషలను బోధిస్తారు. ముస్లిం విద్యార్థులకు మతపరమైన అధ్యయనాలు మరియు అరబిక్ బోధించబడతాయి. ముస్లిం విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రార్థన మందిరం ఏర్పాటు చేయబడింది. రంజాన్ మాసంలో సెహర్ మరియు ఇఫ్తార్ కూడా నిర్వహిస్తార ు.అనుభవజ్ఞులైన మరియు అర్హత కలిగిన ఉపాధ్యాయులు మరియు లెక్చరర్ల పర్యవేక్షణలో ఉచిత వసతి, పూర్తి భోజనం, అధిక-నాణ్యత గల ఆంగ్ల విద్య. విద్యార్థులకు ఉచిత నాణ్యమైన ఆహారం, ఉచిత ఫిట్నెస్, ఉచిత వైద్య సేవలు, విద్యార్థుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడానికి వైద్య అధికారి ఉనికి. ఉచిత పుస్తకాలు, కాపీలు, పాఠశాల మరియు కళాశాల యూనిఫాంలు, పాఠశాల మరియు కళాశాల బ్యాగులు, బూట్లు, బుల్లెట్లు, టైలు, సౌందర్య సాధనాలు మొదలైనవి ఉచితంగా అందించబడతాయి .సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, కంప్యూటర్ గది, విశాలమైన మరియు సొగసైన భవనం, ఆధునిక పరికరాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, 24 గంటల CCTV కెమెరాలు, ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను జాగ్రత్తగా చూసుకుంటారు, విద్యార్థులకు ఉపన్యాసాలు, సౌకర్యవంతమైన పడకలు మొదలైనవి అందించబడతాయి, వాటర్ ప్లాంట్ ద్వారా విద్యార్థులకు శుభ్రమైన మరియు పారదర్శకమైన తాగునీరుఅందించబడుతుంది,సర్వతో ముఖాభివృద్ధి, అధ్యయనం, ఉదయం మరియు సాయంత్రం అధ్యయనం మరియు ఇతర సౌకర్యాలు అందించబడతాయి.విద్యార్థుల కోసం ఉదయం మరియు సాయంత్రం స్టడీ రూమ్లు ఏర్పాటు చేయబడతాయి, పోషకమైన భోజనం అందించబడుతుంది మరియు సాయంత్రం స్నాక్స్, కాలానుగుణ పండ్లు మొదలైనవి అందించబడతాయి. 24 గంటలూ సెక్యూరిటీ గార్డు సేవలు అందుబాటులో ఉంటాయి. తరగతి గదులు మరియు భవనాన్ని శుభ్రంగా ఉంచడానికి హౌస్ కీపింగ్ అందుబాటులో ఉంది. తరగతి గది ఉష్ణోగ్రత మీటర్, డైనింగ్ హాల్, మొదలైనవి. క్రీడలకు విశాలమైన మైదానం ఉంది, పిల్లల శారీరక దృఢత్వం కోసం PT మరియు PPD ఏర్పాటు చేయబడ్డాయి. 2024 సంవత్సరంలో ప్రైవేట్ రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలల 100% ఫలితాలు విడుదలయ్యాయి. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను కళాశాలలుగా మార్చాలి.శ్రీ మౌలానా ఫసిహుద్దీన్ ఖాస్మి సాహిబ్ వేడుకలో అడ్మిషన్ల కోసం పోస్టర్ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ జిల్లా వరంగల్ అబ్దుల్ సుభాన్ సాహిబ్ MIMకన్వీనర్ ముత్తహిద వరంగల్ జిల్లాముహమ్మద్ జుబైర్, జుబైర్ బుక్ స్టాల్ యజమాని ఇస్లామిక్ జమాత్ మరియు వర్జిల్ముహమ్మద్ ఖలీల్ మైనారిటీ నాయకుడుగులాం సర్వర్ మునా మైనారిటీ యువ నాయకుడు వరంగల్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ మైనారిటీ ప్రాంతీయ పాఠశాల మరియు కళాశాల అడ్మిషన్ పోస్టర్ వేడుకను నిర్వహించి దివరంగల్మహినాకి రెసిడెన్షియల్ కౌన్సిలర్ సర్వర్ మొహియుద్దీన్ ఘాజీ, ముస్లిం విద్యార్థుల తల్లిదండ్రులు, ముస్లిం దేశ నాయకులు, రాజకీయ నాయకులు, పొరుగు ప్రాంతాల మేధావులు, పొరుగు ప్రాంతాల అధ్యక్షులు, విద్యావంతులు మరియు సమర్థులైన యువత తమ పరిసరాల్లో నివసిస్తున్న పేద విద్యార్థుల కోసం ఈ మహినా కి రేషనల్ పాఠశాలల్లో ప్రవేశాలు పొందాలని విజ్ఞప్తి చేశారు.అడ్మిషన్లు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుని మీ పిల్లల భవిష్యత్తును నిర్మించుకోండి. మరిన్ని వివరాలకు కింద ఇచ్చిన ఫోన్ నంబర్ను సంప్రదించవచ్చు.మొబైల్ నంబర్ టిజిమ్రీస్ 733117090

# ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి - ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెఫికేషన్ పారదర్శంకగా వేగంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి సమయం,మహబూబాబాద్ మే 22:**
ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెఫికేషన్ పారదర్శంకగా వేగంగా పూర్తి చేయాలన్నారు,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్గురువారం సాయంత్రం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె.వీరబ్రహ్మచారి, జడ్పీ సీఈవో పురుషోత్తం, సంబధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు మూడు రోజులగా జిల్లాలో వాతావరణ మార్పుల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రధాన కార్యస్థానంలోనే ఉండాలని, ప్రభుత్వ సూచనల ప్రకారం వచ్చే రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, ముందస్తు ప్రణాళిక ప్రకారం మండల కేంద్రం, గ్రామ స్థాయిలో ఎలాంటి పరిస్థితలైనా ఎదుర్కొనేందుకు ఉద్యోగులు, సిబ్బంది సిద్ధంగా ఉండన్నారు, జిల్లాలో గత ఏడాది కంటే నాలుగు రెట్లు అధికంగా ధాన్యం దిగుబడి అయినా ఇప్పటికే 90శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశామని, మిగిలిన కేంద్రాల ద్వారా వడ్ల కొనుగోళ్లు చేసి రవాణా వేగంగా పూర్తి చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు,జిల్లా స్థాయి అధికారులను ధాన్యం కొనుగోళ్లు, రవాణాపై ప్రత్యేకంగా నియమించి క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుని జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని తెలిపారు,ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ చేయాలని, గ్రామ, మున్సిపల్ పరిధిలలో పక్కా సమాచారం సేకరించాలని అర్హులైన వారి వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) పనుల్లో భాగంగా జిల్లాలో (41) నూతన గ్రామ పంచాయతీ భవనాలు, సెగ్రిజేషన్ షేడ్స్, ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్స్ ల నిర్మాణం కోసం స్థలాలను గుర్తించాలన్నారు,ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, హౌజింగ్ పిడి రాజయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపర్డెంట్ దామోదర్ రెడ్డి, ఎంపిడిఓలు, తహసిల్దార్లు, తదితరులు ఉన్నారు.

### వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి

# మెట్ల దిమ్మె పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



**తొలి సమయం పాలకుర్తి మే 22**
పాలకుర్తి మండల కేంద్రంలో గల వీరనారి చాకలి ఐలమ్మ గారి విగ్రహానికి మెట్ల దిమ్మె నిర్మాణ పనులకు ఘనంగా శంకుస్థాపన జరిగింది. ఈ పనులు ఆర్అండ్బి (R&B) జంక్షన్ డెవలప్మెంట్ నిధుల ద్వారా చేపట్టబడుతున్నాయి. .చాకలి ఐలమ్మ తెలంగాణ ఉద్యమంలో అమరులైన తొలి మహిళలలో ఒకరు. సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన ఈ సాహసవంతురాలికి నివాళులర్పిస్తూ ఏర్పాటైన విగ్రహం వద్ద, ప్రజలకు సౌకర్యంగా చేరుకునేలా మెట్ల దిమ్మె నిర్మించడం ద్వారా అభివృద్ధి చర్యలు ముందుకు సాగుతున్నాయి..ఈ అభివృద్ధి పనులకు శుభారంభంగా పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు స్వయంగా హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ఐలమ్మ త్యాగాలు నిలిపేలా వీటి ద్వారా కొత్త తరం తెలుసుకునేలా చర్యలు తీసుకుంటున్నాం," అని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, "ఇలాంటి అభివృద్ధి పనులు సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయి," అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, ఐలమ్మ వారసులు, స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు, ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేశారు..

### పలు వివాహ వేడుకలలో పాల్గొన్న

# కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి



**తొలి సమయం పాలకుర్తి మే 22**
పాలకుర్తి నియోజకవర్గంలో వివాహ మహోత్సవాలకు హాజరైన నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాల్లో నిర్వహించబడిన వివాహ మహోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాహ బంధంతో ఒక్కటైన నూతన వధూవరులను వారు స్వయంగా ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖశాంతులతో కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపారు..వివాహ వేడుకల్లో పాల్గొనడం ద్వారా ప్రజల మధ్య అనుబంధం పెరిగేలా చూసే తన విధిగా భావిస్తున్నట్టు వారు తెలిపారు. ఒక్కొక్క కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలసి, వారి సంతోషాలను పంచుకోవడం తనకెంతో ఆనందాన్ని కలిగిస్తుందని వారు అన్నారు. వివాహం అనేది జీవితంలో ఎంతో పవిత్రమైన క్షణమని, దాన్ని సమర్థవంతంగా జరుపుకోవడం ప్రతి కుటుంబానికీ గౌరవమైన విషయమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని వధూవరులను అభినందించారు. నియోజకవర్గ ప్రజలతో నిత్యం సాన్నిహిత్యాన్ని కొనసాగి ంచాలనే లక్ష్యంతో ఈ తరహా కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతోందని వారు స్పష్టం చేశారు..

# ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**తొలి సమయం రాయపర్తి మే 22**
రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు గబ్బేట ప్రవీణ్ భార్య అనారోగ్యం తో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి, SRR ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసి, మరియు గబ్బేట అనిల్లిఇటీవల అనారోగ్యం తో హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఇంటి వద్ద పరామర్శించి, SRR ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన..పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డిమండల పార్టీ నాయకులు లేతకుల సుధాకర్ రెడ్డి, గుడెల్లి వెంకటయ్య,SRR ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్,PACS డైరెక్టర్ గబ్బేట యాకయ్య, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు గబ్బేట కొమురయ్య, గాడిపెల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక ఉద్యమ నేత పర్స సత్యనారాయణ వర్ధంతి నిర్వహించిన సిఐటీయు

**తొలిసమయం, ఇల్లందు.మే, 22.**
కార్మికోద్యమ నేత పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతి పాల్వంచ మాజీ ఎమ్మెల్యే, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ తొలి అధ్యక్షులు పర్స సత్య నారాయణ గారి 10వ వర్ధంతి సందర్భంగా స్థానిక బిల్డింగ్ వర్కర్స్ అడ్డా పై పర్స గారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించినారు.అనంతరం తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన సభలో అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ కార్మిక కుటుంబాలతో పర్సా గారి జీవితం ముడి పడి ఉన్నదని కొత్తగూడెం లోనే తన అంత్యక్రియలు జరుపాలని ఆయన కోరిక మేరకు కొత్తగూడెం లో అంత్యక్రియలు జరిగాయని కార్మిక పక్ష పతిగా పని చేసిన మహా నేత అని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నాడు ఉమ్మడి ఆంధ్రా రాష్ట్రంలో ఎం ఎల్ ఏ గా విశాఖ ఉక్కు సాధన కోసం తన శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేసిన ఘనుడు పర్స సత్యనారాయణ గారు అని కొనియాడారు.ఆయన కు నివాళి అర్పించాడం అంటే కార్మికుల శ్రేయస్సు కోసం పని చేయడం అని అన్నారు ఈ కార్యక్రమం లో మహమూద్ సత్యనారాయణ కోరి,రమేష్, సామ్యా,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నంబాల కేశవరావుకి విప్లవ జోహార్లు




**తొలిసమయం, ఇల్లందు.మే, 22.**
మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరా వుతో సహా 25కి పైగా మావో యిస్టులను హత్య చేయడాన్ని ఖండిస్తూ గురువారం ఇల్లందు సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో నల్ల జెండాలతో నిరసన తెలపడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లెందు పట్టణ కార్యదర్శి ఎండి. రాసుద్దిన్ మాట్లాడుతూజిగత కొన్ని నెలలుగా మధ్య భారత అడవుల్లో,ారత ప్రభుత్వం "ఆపరేషన్ కగార్" పేరుతో హత్యాకాండను కొనసాగిస్తుందని అన్నారు.ఛత్తీస్ ఘర్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ లో బుధవారం ప్రభుత్వ బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో పాటు 25కి పైగా హత్య చేసిందని అన్నారు. శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నపటికి ప్రభుత్వం ముందుకు రావడంలేదని విమర్శించారు.దేశ పౌరులను హత్యలు చేస్తూ అడవి నుండి ఆదివాసీలను ఖాళీ చేయించి,అడవి సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికే ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిందని అన్నారు.ఆపరేషన్ కగార్ ని వెంటనే నిలిపివేసి,పోలీస్ బలగాలను వెనక్కి రప్పించాలని, ప్రభుత్వం చేస్తున్న ఈ హత్యలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిలచే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ మండల,పట్టణ నాయకులు తోడేటి నాగేశ్వరరావు,డి. మోహన్ రావు,గూళ్ళ సదయ్య,టీ.లాలు,టి యుయం. చారి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

### ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

తొలి సమయం రాయపర్తి మే 22



రాయపర్తి మండలంలోని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బల్లెం యాదగిరి అత్తమ్మ ఉబ్బని ఎల్లమ్మ ఈ రోజు అనారోగ్యంతో మరణించగా, వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్' ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన..ఈ కార్యక్రమంలో %వా==% ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య మాజీ ఎంపీటీసీలిఐత రామ్ చందర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్ ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్‌లి, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో

**తొలి సమయం వరంగల్ మే 22**



దళిత ఉద్యమ నేత వైతాళికుడు, మాధరి భాగ్యరెడ్డి వర్మ 137 జయంతి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా భాగ్యరెడ్డి వర్మ గురించి ఇన్చార్జి అదనపు కలెక్టర్లు వై వి గణేష్,మేన శ్రీను మాట్లాడుతూ ఆదిమూలవాసుల చైతన్య వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ అని, దళిత సంక్షేమం కోసం పాఠశాలలు వివిధ సంస్థలను స్థాపించి అందరికీ విద్య అందించాలని లక్ష్యంతో నడిబొడ్డున ఆది హిందూ భవన్ ను ఏర్పాటు చేసిన ఘనత భాగ్యరెడ్డి వర్మదని పేర్కొన్నారు. భాగ్యరెడ్డి వర్మ ఆశయాలను ప్రభుత్వం కొనసాగిస్తూ వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని తెలిపారు.రాష్ట్ర ప్రజలందరూ కూడా భాగ్యరెడ్డి వర్మ గారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఏ శ్రీలత, షెడ్యూల్ కులాల అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.జగన్ మోహన్, జి. అనిల్ కుమార్, కనకరాజు, శ్రీనివాస్, కవిత వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో జిల్లాను ముందంజలో ఉంచాలి

### జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్




**తొలి సమయం మహబూబాబాద్, మే.22**
గురువారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో డాక్టర్ బి రవి రాథోడ్ , డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, ప్రోగ్రామ్ ఆఫీసర్స్, ఎపిడమిక్ టీం తో రాబోయే వర్షాకాలంలో తీసుకోవలసిన ముందు జాగ్రత్తల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య అధికారి బి. రవి రాథోడ్ మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా మండల పరిధిలో ఎపిడమిక్ టీమ్ లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు ముందస్తుగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు మూడు నెలల ముందు మందులు తెప్పించుకోవాలని అన్నారు స్టాఫ్ అంతా సన్నద్ధంగా ఉండాలని అన్నారు. జాతీయ కార్యక్రమాలు మెటర్నల్ చైల్డ్ హెల్త్, విస్తృత వ్యాధి నిరోధక టీకాలు, సమీక్షిస్తూ జిల్లాలో డెలివరీ పాయింట్స్ ఏర్పాటు చేయాలని, సాధారణ ప్రసవాలు ప్రోత్సహిం చాలని, సి సెక్షన్ రేట్ తగ్గించాలని,అన్నారు వర్షాకా లంలో వచ్చు వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా వ్యాధులు రాకుండా ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలలో ప్రజల భాగస్వామ్యం పెంపొందించాలని పేర్కొన్నారు. ఆయుష్ డిస్పెన్సరీ వైద్యాధికారులు, ఫార్మసిస్టులు, స్టాఫ్ తో సమీక్షించి మాట్లాడుతూ.. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆయుష్ డిస్పెన్సరీ స్టాఫ్ అందరు కూడా సమయపాలన పాటించాలని ఆయుష్ మందులను కూడా పంపిణీ చేస్తూ, ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమములో డిప్యూటీ డి ఎం హెచ్ ఓలు డాక్టర్ ప్రమీల, డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ నాగేశ్వరరావు, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్స్ కె.వి.రాజు,పురుషోత్తం, శారద, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, శ్రీరామ్,సిసి అనిల్, హెచ్ వో లు లోకియా, స్వామి, డిపిఓ నీలోహన, డి డి ఎం రాజ్ కుమార్, ఎపిడి మాలోజిస్ట్ రవి,సపోర్టింగ్ స్టాఫ్ అందరు కూడా పాల్గొన్నారు.

# న్యూడెమోక్రసీ మాస్ లైన్ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన

**తొలిసమయం, ఇల్లందు.మే, 22.**
సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ నంబాల కేశవరావును ఒరిస్సాలో అరెస్ట్ చేసి బూటకపు హత్య చేశారని ఈరోజు జరిగిన నిరసన కార్యక్రమంలో మోతిలాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలోలిసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు, మాస్ లైన్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నాయిన రాజులు అన్నారులి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుటకపు హత్యలు చేసి చంపిన 28 మంది లో ఆదివాసీ ప్రజలు మావోయిస్టు పార్టీ సభ్యులు నాయకులు ఉన్నారు, కామ్రేడ్ నంబాల కేశవరావు 55 రోజులుగా కాల్పుల విరమణ శాంతి చర్చలు చేయాలని శాంతి చర్చల కమిటీ, అనేక పార్టీలు, సంస్థలు, ప్రజలు గొంతు ఎత్తి ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం వరుసగా దాడులు చేస్తూ ప్రజా నాయకులను చంపడం మానవత్వానికి, శాంతికి తీవ్రమైన విఘాతం. వారు అన్నారుమావోయిస్టు పార్టీ నుండి ఆరు లేఖలు ఒక ఇంటర్వ్యూ ద్వారా శాంతి చర్చలకు వస్తామని, 2004 నాటి శాంతి చర్చలు కావంటూ నిజాయితీగా శాంతికి కట్టుబడ్డామని, ఆయుధ విసర్జన శాంతి చర్చల ఎజెండాలో చర్చిద్దామని, ప్రభుత్వాలు పదేపదే ప్రకటించే 'జనజీవన స్రవంతిలో' కలిసే విషయం సైతం తమ కేంద్ర కమిటీ చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని, దానికి అనుకూలంగా రెండు మూడు నెలలు అయిన కాల్పుల విరమణ ప్రకటించమని కేంద్ర ప్రభుత్వానికి నిజాయితీగా విజ్ఞప్తి చేసినారు వారి శాంతి చర్చల ప్రతిపాదనలోని నిజాయితీ సమాజం గమనించింది. కానీ పాలక ప్రభుత్వానికి అర్థమైనప్పటికీ వరుసగా నిర్మూలన దాడులు చేయడం రాజ్యాంగ వ్యతిరేకమైనది ప్రజాస్వామ్య వ్యతిరేకమైనది. ఇది అప్రాజాస్రామిక విధానం ఆధునిక ప్రజాస్వామ్య దేశాల చరిత్రలో చాలా అరుదైనది. దీని ద్వారా రాజ్యం అంటే ప్రభుత్వం అంటే సమాజంలో తీవ్ర వ్యతిరేకతకు అసంతృప్తికి



దారితీస్తుంది. శాంతి చర్చలు కావాలి అంటుంటే చంపడమే మార్గం అంటున్నారు ప్రజలు ఆదివాసీలు ప్రజాస్వామిక వాదులు మేధావులు అన్ని పార్టీల శ్రేణులు ఆలోచించి ఉద్యమాలకు పూనుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పిలుపునిస్తుంది పిలుపునిస్తుంది ఈ కార్యక్రమంలో ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు పొడుగు నరసింహారావు ముసలి సతీష్ మోతిలాల్ సర్పంచ్ వాంకుడోత్ శ్రీను తుడుం శ్రీను మాలు సంతు ప్రజలు ఇతర పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పంచ కట్టు వేడుకలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**తొలిసమయం, ఇల్లందు.మే,22.**
రఘునాధపాలెం మండలం బాబోజీ తండా గ్రామానికి చెందిన ఆంగోతు లక్ష్మణ్- హరిత మరియు ఆంగోత్ వినోద్ కుమార్ - కళ్యాణి ల కుమారులు చిరంజీవులు రిత్విక్,సాత్విక్ , హర్షవర్ధన్ చైతు వర్ధన్ ల పంచ కట్టు వేడుక స్థానిక ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిరంజీవులకు అక్షింతలు వేసి నిండు నూరేళ్ల పాటు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. తదనంతరం బంధువుల సమక్షంలోజరిగి నఇష్టా గోష్టి కార్యక్రమ ంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా అనేక సంచల నాత్మకమైన నిర్ణయాలు తీసుకుందని, దానిలో భాగంగా దాదాపు 30 సంవత్స ౦ములు పైగా మాదిగ లు %ం౨% రిజర్వేషన్ కొరకు పోరాటం చేస్తున్నారని, ఏ ప్రభుత్వం కూడా దాన్ని పట్టించుకోలేదని, ఈనాటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకొని ఎస్సీ రిజర్వేషన్ ప్రకటించడం జరిగిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా శాస్త్రీయ పద్ధతులలో తెలంగాణ రాష్ట్రంలో కులగణన జరిపించి, బీసీ లకు 42% రిజర్వేషన్ ప్రకటించారని, ఇంకా రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించని ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తుందని మల్లి బాబు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగోత్ సాంక్రియా, ద్వాలి, భూక్య హరిదాసు ఝాన్సీ, భూక్య శ్రీను బానోత్ రామకృష్ణ, ధరావత్ అనురాధ, మాలోత్ బాలాజీ,భుక్యా నాగరాజు, మా లోతు గోపి, బద్దల సంగయ్య మేకల మహేష్ బాబు, భూక్య హరికృష్ణ తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు

# వరల్డ్ క్లాస్ విధానాలతో తెలంగాణ జూ పార్కులు నడపాలి

**తొలి సమయం వరంగల్ మే 22**
అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ(జపాట్) 14వ గవర్నింగ్ బాడీ సమావేశంలో మంత్రి కొండా సురేఖ ప్రపంచ స్థాయి విధానాలను అవలంభించి రాష్ట్రంలోని జూ పార్కులను నడపాలని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. రాష్ట్రంలోని జూ పార్కుల్లో జంతువుల పరిరక్షణకి ప్రత్యేక చర్యలు అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. తెలంగాణలోని అన్ని జూ పార్కులతో పాటు, అర్బన్ ఫారెస్ట్ పార్కులను మెరుగైర సౌకర్యాలతో తీర్చిదిద్దాలని మంత్రి సురేఖ చెప్పారు. జూలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తే... సందర్శకులు పెద్ద సంఖ్యలో వస్తారని అన్నారు. గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం కాన్ఫరెన్స్ హాలులో మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో జూస్ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (జపాట్) 14వ గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పిసిసిఎఫ్ డాక్టర్ సువర్ణ (హెచ్ఓఎఫ్ఎఫ్), చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఏలుసింగ్ మేరు, సిసిఎఫ్ లు ప్రియాంక వర్గీస్, రామలింగం, డైరెక్టర్ జూ పార్క్స సునీల్ ఎస్. హేరామత్, పలువురు డిఎఫ్ఓలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, సందర్శకుల అభిరుచుల మేరకు, పర్యావరణానికి ఏమాత్రం ఇబ్బంది కలగకుండా, అటవీశాఖకు ఆదాయం సమకూరే విధంగా పకడ్బందీ ప్రణాళికలతో జూస్ అండ్ పార్క్స అథారిటీ ఆఫ్ ఇండియా పనిచేయాలని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా జూ పార్కుల్లో అవలంబిస్తున్న విధానాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని నెహ్రూ జూ పార్క్, కాకతీయ జూ పార్క్, పిల్లలమర్రి మినీ జూపార్క్, లోయర్ మానేరు డీర్ పార్క్, కిన్నెరసాని డీర్ పార్క్ జంతు సంరక్షణ చర్యలు,



కేబీఆర్, మృగవని, మహవీర్ హరిణ వనస్థలి, ఇతర అర్బన్ ఫారెస్ట్ పార్కుల్లో సందర్శకుల సంఖ్య పెరిగినట్టు అధికారులు మంత్రికి వివరించారు. అయితే, సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని చెప్పారు. అదనపు సౌకర్యాలపై దృష్టి సారించాలని, అందుకు సంబంధించిన అంశాలపై మంత్రి, శాఖ ఉన్నతాధికారులకు పలు సూచనలు చేశారు. కాగా, గత ఏడాది జూ పార్కుల తాలుకూ నిర్వహణ బడ్జెట్ అనుమతులను మంత్రి నుంచి అధికారులు తీసుకున్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101